నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
వైఎస్ఆర్ కడప / అన్నమయ్య
15 బుధవారం, మే 2024 పేజీలు: 08

# కడప అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో సెక్షన్ 144 అమలు

## కడప డి.ఎస్పీ ఎం.డి షరీఫ్



కడప క్రైం మేజర్ న్యూస్: కడప అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో మంగళ వారం నుండి జూన్ 6వ తారీకు వరకు జిల్లా డిస్ట్రిక్ట్ ఎలక్షన్ ఆఫీసర్ (జిల్లా కలెక్టర్) జారీ చేసిన సెక్షన్ 144 అమలులో ఉంటుందని కడప డి.ఎస్పీ ఎం.డి షరీఫ్ ఒక ప్రకటన లో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభకు మరియు లోక్ సభకు సార్వత్రిక ఎన్నికలు - 2024 నేపథ్యంలో శాంతిభద్రతలను పరిరక్షించడానికి, ఎన్నికల నిర్వహణలో అవాంఛనీయ సంఘటనలను నివారించడం కోసం కడప నియోజ కవర్గం పరిధిలోని కౌంటింగ్ సెంటర్ గా గుర్తించిన మౌలానా అబ్దుల్ కలాం నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ (మన్ను) పరిసర ప్రాంతములో క్రింద తెలిపిన విధంగా సిర్ పిసి 1973 లోని సెక్షన్ 144 అమలులో ఉంటుందని తెలిపారు.ఇందులో తెలిపిన విషయాలపై మినహా ఇతర ఎటువంటి కార్యక్రమాలకు 05 లేదా అంతకంటే ఎక్కువ మంది గుమికూడడం సెక్షన్ 144 క్రింద నేరంగా పరిగణించబడుతుంది. బహిరంగ సభలకు ఇతర ఎటువంటి ఎన్నికల ప్రచారానికైనా ముందస్తు అనుమతులు తప్పనిసరి అన్నారు బహిరంగ ప్రదేశాలలో పటాసులను కాల్చడం నిషిద్ధం.ఈ నియమ నిబంధనలు జూన్ 6 వరకు ఉంటాయని కడప డి.ఎస్పీ తెలిపారు. 8లో

# రైల్వేకోడూరులో మార్పు ఖాయమా...!




మిగతా 8 లో

### పోలింగ్ ఎవరికి అనుకూలం..! వైసిపి కి హ్యాండ్ ఇచ్చిందెవరు కూటమి కి మద్దతు ఇచ్చిందెవరు...! ఐదు మండలాలలో ఓటర్ మద్దతు ఎవరికి

అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ : సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికల పోలింగ్ రైల్వే కోడూరు నియోజ కవర్గం లో ఎవరికి అనుకూలం అంటూ పార్టీల నాయకులు,కార్యకర్తలతో పాటు సామాన్య ప్రజలు కూడా జోరుగా చర్చించుకుంటారు.ముఖ్యం గా ఐదు మండలాలలో జరిగిన పోలింగ్ గురించి ఇప్పుడు ఒకటే చర్చ.అయితే ఈ సారి మాత్రం రైల్వే కోడూరు నియోజకవర్గం లో మార్పు తప్పదని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తూ మండలాల వారీగా లెక్కలు వేసుకుంటున్నారు.వైసిపి తరుపున ప్రస్తుత ఎంఎల్ఏ కోరముట్ల శ్రీనివాసులు,కూటమి తరపున జనసేన అభ్యర్థి గా అరవ శ్రీధర్ బరిలో నిలవగా ఈ సారి ప్రజలు ఎవరికి మద్దతు ఇచ్చారో తెలియాలి అంటే జూన్ 4 వరకు వేచి చూడవలసిందే. అయితే ప్రస్తుత పరిస్థితి చూస్తే మార్పు తప్పదనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

**వైసిపికి హ్యాండ్ ఇచ్చిందెవరు?**

రైల్వే కోడూరు నియోజకవర్గంలో గత ఎన్నికలతో పోలిస్తే ఈసారి ఎన్నికల్లో పలువురు వైసీపీకి హ్యాండ్ ఇచ్చారని స్పష్టంగా తెలుస్తుంది. ముఖ్యంగా నియోజకవర్గంలోని ఐదు మండలాలలో రెడ్డి సామాజిక వర్గం వైసీపీ కి ఎప్పుడూ అండగా ఉండేది. అయితే గత ఐదేళ్లలో ప్రతి మండలంలోని కొందరికి మాత్రమే ప్రాధాన్యత ఇవ్వడం, మిగిలిన వారికి ఎటువంటి న్యాయం జరగకపోవడంతో , ఈసారి ఎన్నికల్లో పలువురు రెడ్డి సామాజిక వర్గం నేతలు, ఇతర అసమ్మతి నేతలు పోలింగ్కు దూరంగా ఉండడం, క్యాడరుకు మీ ఇష్టం అని చెప్పడంతో వైసిపి కి మాత్రం భారీగానే నష్టం

# ఓటింగ్ శాతం పెరగడం టిడిపి విజయానికి సంకేతం

## రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ స్పష్టం




మదనపల్లె,మేజర్న్యూస్ : ఏపీలో భారీ ఓటింగ్ నమోదు టిడిపి గెలుపునకు సంకేతమని, జూన్ 4వ తేదీ తరువాత రాష్ట్రంలో చంద్రబాబునాయుడు నేతృత్వంలో ఉమ్మడి ప్రభుత్వం ఏర్పాటు ఖాయమని టిడిపి రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి ఆర్.జే.వెంకటేష్ ధీమా వ్యక్తం చేశారు.మంగళవారం నిమ్మనపల్లి సర్కిల్ నందు గల తెదేపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో క్రిష్టియన్ సెల్ అధ్యక్షులు దేవా రమేష్,సీనియర్ నాయకులు రాజన్న,అన్వర్ బాష, నరసింహులు, లోకేష్, సోమశేఖర్, సుధాకర్ తదితరులతో కలిసి ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆర్.జే.వెంకటేష్ మాట్లాడుతూ రాజంపేట పార్లమెంటు అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి,మదనపల్లె అసెంబ్లీ అభ్యర్థి షాజహాన్ బాషా అత్యధిక మెజారిటీతో గెలవడం ఖాయమన్నారు.వైసిపి వారి దౌర్జన్యాలు ఎదుర్కొని ప్రజలు స్వచ్ఛందంగా ఓటింగులో పాల్గొనడం దుష్ట ప్రభుత్వాన్ని సాగనంపడానికేనన్నారు.అర్ధరాత్రి వరకు పోలింగ్ కేంద్రాల వద్ద వుండి ఓటు వేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తిని నింపిందన్నారు. వల్లభనేని వంశీ,తెనాలి ఎమ్మెల్యే అన్నబత్తుల కుమార్ లాంటి వాళ్లను 4లో

# స్ట్రాంగ్ రూములలో భద్రపరిచిన ఈవీఎంలు

## జిల్లా కలెక్టర్. జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్



రాయచోటి, మేజర్న్యూస్: స్ట్రాంగ్ రూములలో పోల్డ్ ఈవీఎంలను పకడ్బందీగా భద్రపరచడం జరిగిందని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్, ఎన్నికల అబ్జర్వర్లు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి జిల్లాలోని పోలింగ్ కేంద్రాల నుంచి వచ్చిన ఈవీఎంలను శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలోని స్ట్రాంగ్ రూములలో పగడ్బందీగా భద్రపరిచి సీల్ వేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలోని పార్లమెంటు మరియు అసెంబ్లీకి సంబంధించి నియోజక వర్గాల వారీగా రాజంపేట, కోడూరు, రాయచోటి, తంబళ్లపల్లి, పీలేరు, మదనపల్లి, 6 నియోజకవర్గాలకు సంబంధించిన పోల్డ్ ఈవీఎంలను శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలోని స్ట్రాంగ్ రూమ్ కు తరలించి సీల్ వేయడం జరిగిందన్నారు. జూన్ 4వ తేదీ కౌంటింగ్ సందర్భంగా అదే రోజు ఉదయం అబ్జర్వర్లు, వివిధ రాజకీయ పార్టీల నాయకుల సమక్షంలో సీల్ తొలగించి కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభించడం జరుగుతుందన్నారు. అంతవరకు స్ట్రాంగ్ రూముల దగ్గర అత్యంత పకడ్బందీగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగు తుందన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, డిఆర్వో సత్యనారాయణ, ఆర్డీవోలు, ఎన్నికల నిర్వహణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 16న ఆలయ భూములు కౌలుకు వేలం

రాజుపాళెం,మేజర్ న్యూస్: పగిడాల గ్రామంలో వెలిసి ఉన్న శ్రీ చెన్న కేశవ, ఈశ్వర, ఆంజనేయస్వామి దేవాలయాలకు సంబంధించిన భూముల ను కౌలుకు వేలం నిర్వహిస్తున్నట్లు దేవస్థానముల కార్య నిర్వహణ అధికారి కె రామచంద్రచార్యులు తెలిపారు ఈనెల 16న గురువారం ఉదయం 11 గంటలకు ఈ ఆలయాలకు సంబంధించిన భూములను ప్రొద్దుటూరులోని శ్రీ నారాయణ రంగయ్య గారి సత్రంలో కౌలుకు వేలంపాట జరుగుతుం దన్నారు.ఈ వేలం పాటలో పాల్గొనే పటాదారులు రూ 10,000 వేలు ధర వత్తు చెల్లించాలన్నారు.వేలంలో నిర్వహించే 68.22 ఎకరాల భూమిని హెచ్చు పటాదారునికి మూడు ఏళ్ల పాటు కౌలుకు భూమిని సాగు చేసుకోవచ్చన్నారు

# ఎన్నికల విధులకు ఆటంకం కలిగించిన వారిపై కేసు నమోదు

బి కొత్తకోట,మేజర్ న్యూస్ : బి.కొత్తకోటలో ఎన్నికల విధులకు ఆటంకం కలిగించిన వారిపై పోలీసులు కేసు నమోదు చేశారు. బి. కొత్తకోట సీఐ సూర్య నారాయణ కథనం మేరకు.. మండలంలోని ఒడిగలవారిపల్లి పోలింగ్ స్టేషన్ నెంబర్174 లో భార్గవ్ అలియాస్ బబ్లు మరి కొందరు కలిసి సోమవారం పోలింగ్ జరుగు తుండగ, ఎన్నికల విధులకు ఆటంకం కలిగించి నట్లు తెలిపారు. ప్రశ్నించిన ఎన్నికల అధికారులపై భార్గవ్ మరికొందరు దౌర్జన్యంగా మాట్లాడి ఎన్నికల విధులకు ఆటంకం కలిగించడమే కాకుండా అధికారులను భయభ్రాంతులకు గురి చేయడంతో ప్రీసీడింగ్ ఆఫీసర్ సురేంద్ర పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. విచారణ అనంతరం భార్గవ్ అలియాస్ బబ్లు మరికొందరిపై కేసు నమోదుచేసినట్లు సీఐ సూర్య నారాయణ తెలిపారు

# పంచాయతీ మురికి కాలువలో మూగ జీవం



చిట్వేలి మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలు మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దగ్గర ఇంటిగ్రేటెడ్ హాస్టల్ ఎదురుగా మురికి కాలువ పైన వేసిన బండలు నాసిరకము ఏమో తెలియదు కానీ మూగజీవాలకి అక్కడ వెళితే ప్రమాదం ఉంటుం దని తెలియక అక్కడ వెళ్లడంతో ఆ బండ విరిగి మురికి కాలువలో బర్రిపడి నరక యాతన అనుభవిం చింది అటుగా వెళుతున్న యువ కులు పాత చిట్వేలికి సంబం ధించిన వ్యక్తులు ప్రత్యేక చొరవ తీసుకొని జెసిపిని పిలిపించి బర్రెను కాపాడడంలో చొరవ చూపించా రని స్థానిక ప్రజలు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు ప్రభుత్వ అధికారులు ఎవరు కనీసం ప్రమాదంలో ఉన్న మూగ జీవాన్ని కాపాడడానికి అక్కడికి రాకపోవడం తీవ్ర విమర్శలకు తావిస్తుంది ఒకవేళ ఆ బర్రెకి కాళ్లకు ఏదైనా ప్రమాదం జరిగి ఉంటే దానికి బాధ్యులు ఎవరు కాబట్టి ఎక్కడైనా కాలువలు రవి త్రవి వాటిపైన మూసి వేయకుండా ఉంటే తక్షణమే చొరవ చూపాలని ప్రజల డిమాండ్ చేస్తున్నారు

# పీలేరులో 83. 63 శాతం పోలింగ్

### జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్




పీలేరు,మేజర్న్యూస్: 2024 సార్వత్రిక ఎన్నికల సందర్భంగా పీలేరు అసెంబ్లీ నియోజకవర్గంలో 83. 63 శాతం ఓట్లు పోలయ్యా యని ఆర్ఓ, అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ సోమవారం రాత్రి ప్రకటించారు. మే 13న జరిగిన పోలింగ్ లో పీలేరు నియోజకవర్గంలోని 2,34,608 మంది ఓటర్లకుగాను 1,89, 162 మంది ఓటర్లు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవడం తో 80. 63శాతం ఓట్లు పోలయ్యాయని తెలిపారు.

# సీబీఎస్ఈ ఫలితాలలో శాన్వి ప్రభంజనం

### 94.2 శాతం మార్కులతో టాపర్‌గా నిలిచిన శ్రీ మిత్ర




రాజంపేట మేజర్ న్యూస్ : సీబీఎస్ఈ 2023 -24 గ్రేడ్స్ ఫలితాలలో రాజంపేట మండల కేంద్రంలోని తాళ్లపాక వద్ద ఉన్నటువంటి శాన్వి ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపాల్ బచ్చోటి విజయనిర్మల మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఫలితాలలో 13 మందికి డిస్టింక్షన్, 9 మందికి ఫస్ట్ క్లాస్, 14 మందికి సెకండ్ క్లాస్, 2 రికి థర్డ్ క్లాస్ స్థానాలలో ఉత్తీర్ణత సాధించారన్నారు.ఈ ఫలితాలలో 94.2 శాతంతో ప్రథమ స్థానంలో శ్రీమిత్ర, 93.2% తో రెండవ స్థానంలో స్నోహిత, 91% తో తృతీయ స్థానంలో శివ లక్ష్మి నిలిచారు. ఈ సందర్భంగా చైర్మన్ కొండూరు శరత్ కుమార్ రాజు, సి. ఇ. ఓ శంకర్ రాజు, మనేజింగ్ డైరెక్టర్ భారత్ కుమార్ రాజు విద్యార్థులను ప్రోత్సహించి, ఉపాధ్యాయులను అభినందించారు.

# ఎండలో ప్రయాణికులు ఉన్న చెట్టు నేలపాలు




పుల్లంపేట,మేజర్ న్యూస్బీ ఉన్నది పాయే ఉంచుకున్నది పాయె అనే సామెత లాగా తయారయ్యింది పుల్లంపేట మండల ప్రజల పరిస్థితి. పుల్లంపేట బైపాస్‌లో రాజశేఖరరెడ్డి విగ్రహం పక్కన ఒక పెద్ద చెట్టు ప్రజలకు, ప్రయాణికుల నీడను ఇస్తూ వుండేది.ఇక్కడ ఎలాగో బస్ షెల్టర్లు లేక పోవడంతో ప్రయాణికులు ఈ భారీ చెట్టు కింద నిలబడి బస్ కోసం వేచి ఉండేవారు. దాదాపు ఒక రెండు నెలల క్రితం అక్కడ బస్ షెల్టర్ కొట్టాలని నాయకులు, అధికారులు అఘా మేఘాల మీద ఆ చెట్టును కొట్టేసారు. కానీ అక్కడ ఇప్పటి వరకు బస్ షెల్టర్ కట్టలేదు.చెట్టు వుంటే బస్ షెల్టర్ కట్టలేరూ అంటూ హడావిడిగా చేసిన వారు ఇప్పుడు చెట్టూ లేక షెల్టర్ లేక ప్రజలకు చుక్కలు కనిపిస్తున్నాయి.ఎండలు మండిపోతూ ఉండడం ,నిలబడడానికి నిలువ నీడ లేకపోవడంతో ఇప్పుడు అక్కడ పరిస్థితి చెట్టు లేకపాయ, బస్‌షెల్టర్ కట్టక పాయ ప్రయాణికులు ఎక్కడ నిలబడాలి అంటూ పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరి కొందరి అత్యుత్సాహంకు ప్రజలు మాత్రం తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

# బెటాలియన్ వద్ద రోడ్డు ప్రమాదం



సిద్ధవటం, మేజర్న్యూస్: సిద్ధవటం-భాకరాపేట రోడ్డుపై ఉన్న బెటాలియన్ వద్ద మంగళవారం రోడ్డు ప్రమాదం సంభవించినది. కానిస్టేబుల్ కలాం భాష బెటాలియన్ ఏజి -1 గార్డు రూము ఎదురుగా ఉన్న హోటల్లో సంగటి తీసుకొని బైక్‌పై రోడ్డు దాటుతుండగా రాంగ్ రూట్లో వస్తున్న మారుతి ఓమిని వ్యాన్ ఢీ కొట్టింది. గాయపడిన కానిస్టేబుల్ ను 108 వాహనంలో రిమ్స్‌కు తరలించారు.

# ప్రైవేట్ ట్రావెల్స్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి



పొద్దుటూరు మేజర్ న్యూస్ : పట్టణంలో స్థానిక ప్రైవేట్ ట్రావెల్స్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఏరియా కార్యదర్శి పి సుబ్బరాయుడు మంగళవారం రీజినల్ ట్రాన్స్ పోర్ట్ అధికారి వారికి ఫిర్యాదు చేశారు. ప్రొద్దుటూరు పట్టణంలోని ప్రైవేట్ ట్రావెల్స్ యాజమాన్యం వారు డిమాండ్ బట్టి సప్లై అన్న చందాన తయారయ్యా రన్నారు. హైదరాబాద్ బెంగళూరు చెన్నై వంటి సుదూర ప్రాంతాల నుంచి ఓటింగ్ కోసం వచ్చినటువంటి ప్రయాణికుల పట్ల దోపిడీకి తెగబడ్డారన్నారు. 2500 నుంచి 4 వేల వరకు ఆన్లైన్లో టికెట్ల ధరలను ఈ యాజమాన్యాలు పెట్టారంటే వీరికి తెగింపుకు ఎవరి అండదండలు ఉన్నాయో విచారణ చేపట్టాలని వారు పేర్కొన్నారు. పండుగ సీజన్లోనూ ఇదే తంతు ఈ ట్రావెల్స్ వారు అధిక ధరలకు టికెట్లను విక్రయించడం షరా మామూలుగా మారిందన్నారు. ఒకే నెంబర్ మీద రెండు మూడు బస్సులు కూడా తిప్పుతున్నారని వారు ఆరోపించారు. ప్రొద్దుటూరు నుంచి విజయవాడకు ఆర్టీసీ లింకు బస్సులను ఏర్పాటు చేయడం మూలంగా డైరెక్ట్ బస్సులు లేక ప్రైవేటు ట్రావెల్స్ వారిని ఆశ్రయిం చడం మూలంగానే ఈ ట్రావెల్స్ యాజమాన్యాలు ఇష్టారాజ్యంగా ప్రయాణి కుల జేబులు చిల్లులు పడేలా దోపిడీ చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. నిన్నటి దినం విజయవాడ హైదరాబాద్ బెంగళూరు చెన్నై వంటి ప్రాంతాలకు ప్రొద్దుటూరు నుంచి బయలుదేరిన ప్రయాణికులను విచారిస్తే ప్రైవేట్ ట్రావెల్స్ వారి దోపిడీ ఏపాటిదో తేటతెల్లమవుతుందని వారన్నారు. మరో 15 రోజుల్లో విద్యాసంస్థలు తెరవబోతున్నారని తిరిగి దోపిడీకి ఈ ట్రావెల్స్ వారు తెగబడతారని కనుక అధికారులు విచారించి చర్యలు తీసుకొని ప్రయాణికు లకు రవా ణా చార్జీల భారం పడకుండా చూడాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు హరి, ప్రమీలలు పాల్గొన్నరు.

# టిడిపి అధికారంలోకి వస్తే తడాఖా చూపిస్తాం

### పోలిట్ బ్యూరో సభ్యుడు ఆర్. శ్రీనివాసులు రెడ్డి



కడప సిటి మేజర్ న్యూస్: తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వస్తే తమ తడాఖా ఏమిటో చూపిస్తామని ఆ పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు ఆర్ శ్రీనివాసులు రెడ్డి అన్నారు మంగళవారం నగరంలోని ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు ప్రజల నుంచి వస్తున్న సంకేతాలను బట్టి కడప లో తమ సతీమణి మాధవి రెడ్డి ఎమ్మెల్యేగా గెవలవడం ఖాయమని ఆయన జోస్యం చెప్పారు అంతే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పై పూర్తి వ్యతిరేక పవనాలు వీస్తున్నాయి దీంతో గత సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో తమ ఎన్డీయే కూటమితో తెలుగు దేశం పార్టీ 130 నుంచి 140 సీట్లు గెవలబోతోందని ఆశాభావం వ్యక్తంచేశారు కడపలో వైఎస్సార్ సీపీ గెలవలేదని తెలిసి అసహనంతో తమపై దాడికి తెగబడ్డారని ఆరోపించారు గౌస్‌నగర్‌లో రిగ్గింగ్ చేసుకోవడానికి ఆ పార్టీ నాయకులు ఎస్ బి అంజాద్ భాషా ఆయన సోదరుడు అనుచరులతో కలిసి తమ పార్టీ కార్యకర్తలపై రాళ్ళ వర్షం కురిపించారని ఆవేదన వ్యక్తంచేశారు తాము ఎంతో సహనంతో ఉన్నామని ఆ సమయంలో తాను కనుసైగ చేసి ఉంటే కడపలో ఉండలేరని చెప్పారు కడప ను మాఫియాలా తయారు చేయాలని చూస్తున్నారని అయితే వాళ్ళ ఆటలు సాగలేదని చెప్పారు నడిరోడ్డుపై తొడలు కొట్టి ప్రజలకు ఏమి సంకేతాలు ఇస్తున్నారని విమర్శించారు తాము అధికారంలోకి వచ్చాక అందరి సంగతి తేలు స్తామని చెప్పారు ఈ సమావేశంలో ఆ పార్టీ నాయకులు గోవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు





మంగళవారం జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు, ఎన్నికల సాధారణ పరిశీలకులు కునాల్ సిల్కు వారి సమక్షంలో.. జిల్లా ఎన్నికల కంట్రోల్ రూమ్ ప్రత్యేక పర్యవేక్షకులు, కడప కమిషనర్ జి.ఎస్.ఎస్..ప్రవీణ్ చంద్ మరియు రిటర్నింగ్ అధికారుల పర్యవేక్షణలో.. కడప నగర శివార్లలోని మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ లో.. మూడంచెల భద్రతతో ఈవిఎం మిషన్లను భద్రపరచడం జరిగింది

# మరోసారి మోడీ మేనియా

## ఆంధ్రాలోను హిందువుల చూపు బిజెపి వైపు
## అభ్యర్థి అవసరం లేకుండా కమలానికి ఓట్లు
## రానున్న రోజుల్లో భారీగా బలపడుతున్న బిజెపి

అన్నమయ్య జిల్లా బ్యూరో,మేజర్ న్యూస్‌బీ భారతీయ జనతా పార్టీ ఈ పార్టీ పేరు వింటేనే ఒకప్పుడు ఉత్తర భారత దేశంలో మాత్రమే సత్తా చూపుతాదని అనుకునేవారు. అయితే మోడీ నాయకత్వం మొదలైన తర్వాత దేశం మొత్తం మీద బిజెపి బలపడుతున్న దాఖలాలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే రెండుసార్లు ప్రధానమంత్రి గతంలో బిజెపి లేని రాష్ట్రాలలో కూడా అధికారాన్ని దక్కించుకొని, ప్రస్తుతం అయోధ్యలో శ్రీరామ మందిరం నిర్మానంతో దేశవ్యాప్తంగానే కాకుండా ప్రపంచవ్యాప్తంగా మరోసారి మోడీ తన చరిష్మాని, బిజెపి యొక్క ప్రతిష్టని భారీగా పెంచుకున్నారు. అది ఎంతలా అంటే అరబ్ దేశాలలో కూడా హిందూ దేవుళ్ళ దేవాలయాలను నిర్మించి , సనాతన ధర్మాన్ని పాటించేలా ప్రభావం చూపుతున్నారంటే నిజంగా గర్వించదగ్గ విషయమే. బిజెపి విధివిధానాలు కొందరికి నచ్చకపోయినా, మరికొందరు వ్యతిరేకించిన హిందువుల మనసులో మాత్రం మోడీ పై ప్రేమ ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో, జరగబోయే ఎన్నికల్లో హిందువుల మనోగతం స్పష్టంగా కనిపిస్తుంది. అది ఎంతలా అంటే కమలం గుర్తుపై ఎవరి పోటీ చేస్తున్నారో అని కూడా అడగకుండా మోడీ గుర్తు ఏంటి అది ఎక్కడ ఉంది అని తెలుసుకొని మరి చాలామంది మహిళలు, వృద్ధులు ఓట్లు వేసిన సందర్భాలు చూస్తుంటే మరి హిందువుల మనసులో మోడీ ఎంత ప్రభావం చూపిస్తున్నారు అర్థం చేసుకోవచ్చు.

**విదేశాలలోనూ ప్రశంసలు**

భారత ప్రధాని నరేంద్ర మోడీ కి విదేశాల నుండి కూడా భారీ మద్దతు లభిస్తుంది. తాను అనుకున్నది ఎన్ని ఆటంకాలు ఎదురైనా, ఎన్ని ఇబ్బందులు ఎదురైనా, ఎంతమంది వ్యతిరేకించిన తాను నమ్ముకున్న ధర్మాన్ని కాపాడుకునేందుకు, దేశంలో సమగ్రతను కాపాడేందుకు, దేశ సంరక్షణ కోసం, భవిష్యత్తు కోసం ఆయన తీసుకున్న కొన్ని నిర్ణయాలు చరిత్రలో నిలిచిపోయే అవకాశాలు ఉన్నాయి. ఒకప్పుడు ఎప్పుడు గొడవలు, దాడులతో అట్టుడికే కాశ్మీర్ ఇప్పుడు అత్యంత ఆహ్లాదకరంగా , సుందరికరంగా మారడానికి కారణం ఆర్టికల్ 370 పై మోడీ తీసుకున్న నిర్ణయం. ప్రస్తుతం కాశ్మీరీ ప్రజలలో ఎవరిని అడిగిన గతం ప్రస్తుతం గురించి మాట్లాడితే మోడీ గొప్పతనం ఇట్లే తెలిసిపోతుంది. అలాగే ట్రిపుల్ తలాక్ రద్దు అంటూ ఆయన చేసిన చట్టం కొందరికి నచ్చకపోయినా చాలామంది మహిళల భవిష్యత్తుకు బంగారు బాట వేసింది. ఇలా ఒకటి కాదు రెండు కాదు ప్రతి రాష్ట్ర అభివృద్ధిలో పాలుపంచుకుంటూ , అవినీతి లేని పాలన సాగిస్తూ ప్రస్తుతం మరోసారి



దేశవ్యాప్తంగా బిజెపి జెండా ఎగరవేసేందుకు సిద్ధమవుతూ వారణాసి నుండి మంగళవారం నామినేషన్ దాఖలు చేసిన భారత ప్రధాని నరేంద్ర మోడీకి పెద్ద ఎత్తున మద్దతు లభిస్తూ, దేశ విదేశాల నుండి కూడా శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. మరి భారత భవిష్యత్తు కోసం మరో మారు నరేంద్ర మోడీ అంటూ బిజెపి శ్రేణులతో పాటు, కాషాయం నమ్ముకున్న ప్రతి హిందువు, మంచి జరిగిన ప్రతి ఒక్కరు మద్దతు పలికేందుకు సిద్ధంగా ఉన్నారు.

**సనాతన ధర్మ స్థాపన దిశగా కాషాయదళం**

సనాతన ధర్మస్థాపన దిశగా కాషాయ దళం పనిచేస్తుందని బిజెపి నాయకులు బహిరంగంగానే ప్రకటిస్తున్నారు. ఇతర మతాలకు గాని వర్గాలకు గాని ఇబ్బంది కలగకుండా హిందూ మతాన్ని, సనాతన ధర్మాన్ని కాపాడుకునేందుకు ప్రాధాన్యత ఇస్తామని, అలాగే ఇతర మతాలపై , వారి అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపుతామని ఇప్పటికే బీజేపీ ప్రభుత్వం నిరూపించింది. ఎందుకు ఉదాహరణ బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్రాలలో పెద్ద ఎత్తున ముస్లింలు, క్రైస్తవులు ఉన్న అధికారం మాత్రం బిజెపి వశం అవుతుంది. సనాతన ధర్మం కోసం వీహెచ్పీ, బజరంగ్ దళ్ తో పాటు అనేక హిందూ సంస్థలు పనిచేస్తున్నాయి. అయితే ధర్మంతో పాటు దేశాన్ని కాపాడే బాధ్యత కూడా బిజెపి ప్రభుత్వం తీసుకొని, ప్రపంచంలో ప్రస్తుతం భారతీయ యొక్క విశిష్టతను, భారతదేశం యొక్క గొప్పతనాన్ని, ఇక్కడి ప్రజల నాగరికతను, వారి తెలివిని ప్రపంచానికి చాటి చెబుతుంది. మరి మరో మారి మోడీ అంటూ ప్రజల ముందుకు వచ్చిన నరేంద్ర మోడీ సారథ్యంలోని బిజెపి పార్టీకి ఈసారి పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణతో పాటు, ఆంధ్రాలో కూడా మంచి ఓటు బ్యాంకు లభించిందని సోమవారం జరిగిన పోలింగ్ ప్రక్రియలో అర్థమవుతుంది. మరి చూడాలి మోడీ నాయకత్వంలో రాబోయే ఐదేళ్లలో జరిగే సంస్కరణలు, సంచలనం నిర్ణయాలు ఏమిటో.





# రెవెన్యూ వైఫల్యాలే భూ పోరాటాలకు మూలం...!



బద్వేలు మేజర్‌న్యూస్: బస్తీ దిశగా పరుగులు తీస్తున్న బద్వేలు పట్టణ జనా భా పరిధి పోటీపడి పెరిగిపోతున్నాయి విద్యా ఉపాధి అవకాశాల కోసం పట్టణా నికి వెల్లువెత్తుతున్న ప్రజలతోపాటు కొనుగోలు సామర్థ్యం ఎక్కువ కలిగిన మున క ప్రాంతపు వాసులు సైతం బద్వేలును బద్వేలు పట్టణము మంచి నివాస ప్రాం తంగా ఎన్నుకోవడం వల్ల నానాటికి పట్టణ పరిధి విస్తరిస్తుంది. ఈనేపద్యంలో పలు రియల్ ఎస్టేట్ సంస్థలు తమ తమ వెంచర్లను పట్టణంలోని మైదుకూరు రోడ్ సిద్ధవటం రోడ్ నెల్లూరు రోడ్డులలో ఏర్పాటుచేసి అమ్మి సొమ్ము చేసుకుం టున్నారు. కొనుగోలు సామర్థ్యం కలిగిన వ్యక్తులు వెంచర్లను ఆశ్రయి స్తుండగా పేద ప్రజలు నివాస స్థలాల కోసం బద్వేలు గోపవరం మండలం కార్యాలయాల కు పరుగులు తీస్తున్నారు. యధావిధిగా మొద్దు నిద్ర వదలని రెవెన్యూ అధి కారులు లంచాల మైకము నుండి పూర్తిగా తేరుకోకపోవడం ప్రజలకు జవాబు దారితనంగా సేవలు అందించాల్సిన రెవెన్యూ శాఖలలోని అధికారులు అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు ప్రతి పనికి ఒక రేటు నిర్ణయించి భారీ మొత్తాల లో ముడుపులు అందుకుంటూ ప్రభుత్వ నిబంధనలు కాలరాస్తూ అవినీతి సామ్రాజ్యాలను ఏర్పాటు చేసుకుంటున్నారు. ఒకవైపు ఏసీబీ అధికారులు అవి నీతి సామ్రాట్లుగా వ్యవహరించే వారి భారతం పడుతూన్న కొంతమంది అవినీతి అధికారులు జంకు బొంకు లేకుండా అక్రమాలకు పాల్పడుతున్నారు ప్రభుత్వ శాఖల్లోని ఉద్యోగులకు భారత రాజ్యాంగం కల్పించిన అవకాశాలను అడ్డుగో లుగా వాడుకుంటూ ప్రజలను దోచుకుని కోట్లకు పడగలుతున్నారు. అర్హులైన పేదలకు ఆశించిన నివాస స్థలాలు దక్కడం లేదు ప్రత్యామ్నాయంగా పట్టణ ప్రజలు గత్యంతరం లేని పరిస్థితుల్లో వామపక్ష పార్టీలవైపు మొగ్గు చూపారు పేదల అండతో రెండు వామపక్ష పార్టీలు సిపిఎం,సిపిఐ పోటా పోటిగా భూపో రాటం మొదలు పెట్టారు ఇందులో భాగంగా పట్టణంలోని రిక్షాకాలనీ, మార్తమ నగర్, సుందరయ్యకాలనీ,ఐలమ్మ కాలనీతోపాటు పలు కమ్యూనిస్టు నాయకుల పేర్లతో కాలనీలు అప్పటి పట్టణ శివారు ప్రాంతాలలో నెలకొల్పబడ్డాయి అనంతర కాలంలో పట్టణం విస్తృతి మరింతగా పెరిగి నేడు సదరు కాలనీలు కీలక నివాస ప్రాంతాలుగా మారాయి. ఈ స్ఫూర్తితో స్థానిక ప్రజలు వామప క్షాలపై నమ్మకం పెంచుకున్నారు. చీకొడుతున్న రెవెన్యూ అధికారుల కంటే వెళ్ళగానే నివాస స్థలం కేటాయించి గుడిసెలు వేసుకునేందుకు ప్రోత్సహిస్తున్న వామపక్ష పార్టీలకు పేదలు తమ మద్దతుని ఇచ్చారు. ఈదశలో తమతమ కాల నీలలో ప్రజాస్వామ్యంతో పనిలేని సమాంతర ప్రభుత్వాలను నిర్వహించాలని చెప్పుకోవడంలో అతియోశక్తి లేదు.

## సార్వత్రిక ఎన్నికలలో నిజం గెలవాలి సుగవాసి ప్రసాద్ బాబు



వీరబల్లి, మేజర్‌న్యూస్ : అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గం వీరబల్లి మండలం సార్వత్రిక ఎన్నికలలో నిజం గెలవాలి అన్న సంకల్పంతో ఓటు హక్కు వినియోగించుకున్న రాజంపేట, నియోజవర్గంలోని అన్ని మండలాలు, మున్సిపాలిటీ ఓటరు మహాశయులకు, తెలుగుదేశం, జనసేన, బీజేపీల ఎన్డీయే కూటమి టీడీపీ అసెంబ్లీ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం, పార్లమెంటు అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి విజయానికి నిరంతరం కష్టపడి సైనికులై పని చేసిన కార్యకర్తలకు, నాయకులకు, అభిమానులకు, సజావుగా ఎన్నికల నిర్వహణకు సహకరించిన అధికార, పోలీసు యంత్రాంగానికి పేరు పేరున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియచేస్తున్నానని రాష్ట్ర టీడీపీ కార్య నిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబు పేర్కొన్నారు.

## కౌంటింగ్ సెంటర్ల వసతులు తనిఖీ చేసిన కమీషనర్



కడప కార్పొరేషన్ మేజర్‌న్యూస్: సర్వత్రిక ఎన్నికలకు సంబంధించి 7 నియోజకవర్గాల కౌంటింగ్ సెంటర్ (మన్ను కాలేజ్) నందు జరుగు తున్న వసతులను నగర పాలక సంస్థ కమీషనర్ జి ఎస్ ఎస్ ప్రవీణ్ చంద్ పరిశీలించారు. అన్ని నియోజకవర్గాలకు సంబంధించి స్ట్రాంగ్ రూములను తనిఖీ చేసి అనవసర వస్తువులను స్ట్రాంగ్ రూమ్స్ లో ఉంచకుండా తీయించే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు.పోలీసు విభాగం వారితో మాట్లాడుతూ కౌంటింగ్ సెంటర్ నందు మూడు లేయర్ల బందోబస్తు వివరాలను అడిగి తెలుసుకున్నారు కడప నియోజక వర్గానికి సంబంధిం చి ఈవీఎం బాక్సులను ఐరన్ రాక్స్ నందు ఇచ్చిన పోలింగ్ స్టేషన్ నంబర్స్ పై వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు.కడప మున్సిపల్ కార్పొరేషన్ బృందాన్ని ఏర్పాటు చేసి అన్ని నియోజకవర్గాలకు సంబంధించిన స్ట్రాంగ్ రూములలో ఈవీఎంలను చేర్చే విధంగా చర్యలు చేపట్టారు.ప్రతి నియోజకవర్గానికి సంబంధించి ఈవీఎంల నంబర్ల డేటాను ఏర్పాటు చేసి వాటి ప్రకారం ఈవీఎంలను రాక్స్ నందు అమర్చే విధంగా చర్యలు చేపట్టాలని చెప్పారు. కౌంటింగ్ సెంటర్ కి ఈవీఎం మిషన్స్ తీసుకువచ్చిన ప్రతి ఒకరికి అల్పాహారం భోజన సదుపాయాలు ఏర్పాటు ఏర్పాటు చేయాలని అన్నారు సూచించారు.ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున హమాలీల కొరకు మజ్జిగ ఏర్పాటు చేయాలని అధికారులకు సూచనలు ఇచ్చారు.సాయంత్రం లోగా అన్ని ఈవీఎం బాక్సులను ఆ నియోజక వర్గాలకు సంబంధించిన స్ట్రాంగ్ రూములలో ఏర్పాటు చేసుకునే విదంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు

## మిట్స్ విద్యార్థులకు డిఆర్డిఓ ప్రశంసా పత్రం

- అభినందించిన కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.విజయభాస్కర్ చౌదరి



కురబలకోట, మేజర్‌న్యూస్ : అంగళ్లు సమీపంలో గల మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగంలో మూడవ సంవత్సరం విద్యార్థులు హైదరాబాదదులోని భారత రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ (డీఆర్డీఓ)లో మూడు నెలల ఇంటర్న్‌షిప్‌ని విజయవంతంగా పూర్తి చేశారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ అన్నారు.ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ (ఎంబెడెడ్ సిస్టమ్స్ లో స్టడీ ఆఫ్ క్సిలింక్స్ ఎఫ్.పీ.జీ.ఏ అండ్ ఇంప్లీమెంటింగ్ కస్టమ్ ఐపీ కోర్ యూసింగ్ క్సిలింక్స్ ప్లాట్ ఫార్మ్) అనే అంశంపై చైతన్య లక్ష్మి, సాయి భవ్య శ్రీలు మూడునెలలపాటు ఇంటెర్న్షిపులో పాల్గొన్నారని ఆయన అన్నారు.విజయవంతంగా పూర్తి చేసిన ఈ విద్యార్థులకు ప్రశంసా పత్రాన్ని డి.ఆర్.డి.ఓ సంస్థ వారు అందజేశారని,ఈ విద్యార్థులను కళాశాల కరెస్పాండంట్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల,ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్,విభాగాధిపతి డాక్టర్ రాజశేఖరన్,అధ్యాపకులు, విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

## ఏపీలో మరోసారి ఫ్యాన్ ప్రభంజనం పక్కా

### ఎంపి మిథున్ రెడ్డి, నిస్సార్ అహమ్మద్ గెలుపు ఖాయం వైఎస్సార్సీపి నాయకుల స్పష్టం



మదనపల్లె, మేజర్‌న్యూస్ : ఏపీలో మరోసారి ఫ్యాన్ ప్రభంజనం పక్కా అని,మదనపల్లె నియోజకవర్గంలో ఏకపక్షంగా ఎన్నికల కొనసాగాయని,మళ్ళీ అధికారంలోకి వచ్చేది సంక్షేమ ప్రభుత్వమేనని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి పేర్కొన్నారు.మంగళవారం స్థానిక డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి మాజీ ఎమ్మెల్యే దేశాయ్ తిప్పారెడ్డి,మాజీ ఎమ్మెల్సి నరేష్ కుమార్ రెడ్డి,ఏపీఎండిసి చైర్ పర్సన్ షమిమ్ అస్లాం,డాక్టర్ ఏ.వి.సుబ్బారెడ్డి,సర్పంచ్ ఆనంద పార్థసారథి, ఈశ్వరయ్య, నాయకులు వెలుగు చంద్ర, దండు రామాంజులు, జన్నే రాజేంద్ర నాయుడు, కౌన్సిలర్లు ఎస్.వి.రమణ, లతా సుధాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి మాట్లాడుతూ జూన్ 3న జరిగే ఓట్లు లెక్కింపులో నిస్సార్ అహమ్మద్ ఎమ్మెల్యేగా 30 వేల మెజారిటీతో గెలవబోతున్నారని చెప్పారు.అలాగే రాజం పేట పార్లమెంట్ అభ్యర్థిగా పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి హ్యాట్రిక్ విజయాన్ని సాధిస్తున్నారన్నారు. ఈ విజయానికి అహర్నిశలు శ్రమించిన నాయకులకు,పార్టీ శ్రేణులకు,కార్యకర్తలకు, అభిమానులకు ధన్యవాదాలు తెలిపారు. జగనన్నపై అభిమానంతో ఎండ వేడిమికి, ఉక్కపోతను భరించి వర్షాన్ని లెక్కచేయకుండా గంటల తరబడి క్యూలైనులో నిల్చుని ఓటు వేసిన ఓటరు దేవుళ్లకు కృతజ్ఞతలు చెప్పారు.తెలుగుదేశం పార్టీ నియోజకవర్గంలో పార్టీ శ్రేణులకు, కేడర్‌ను మోసం చేసిందని ఆరోపించారు.పార్టీ ఇచ్చిన హామీనే పట్టించు కోలేదన్న భావన టిడిపి శ్రేణుల్లో వ్యక్తం అవుతోందని ఎద్దేవా చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఫ్యాన్ ప్రభంజనం కనబడుతోందని ఎన్నో కష్టనష్టాలను ఎదురొడ్డి సంక్షేమ ప్రభుత్వం గెలుపుకు శ్రమించిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటామన్నారు. మాజీ ఎమ్మెల్సి నరేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఐదు నెలలుగా వైఎస్ఆర్సిపి విజయం కోసం అహర్నిశలు శ్రమించిన పార్టీ అభిమానులు, పార్టీ శ్రేణులు,ప్రజలు,కార్యకర్తలకు,నాయకులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికల్లో మహిళల ఓటు శాతం గణనీయంగా పెరిగిందని ముఖ్యమంత్రిగా జగన్ ను చేసుకోవాలని ఆలోచనతోనే మహిళలు ముందు కొచ్చి ఓటు వేశారన్నారు.వైఎస్సార్సీపీకి మద్దతు ఇచ్చిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. కుప్పం నియోజకవర్గంలో వైసిపి గెలవబోతోందని,గతంలో ఎన్నడూ లేని విధంగా అక్కడ 90 శాతం పోలింగ్ జరిగిందన్నారు.షమీమ్ అస్లాం మాట్లాడుతూ మదనపల్లి నియోజకవర్గంలో వైఎస్సార్సీపి గెలుపు కోసం పనిచేసిన పార్టీ కుటుంబ సభ్యులందరికీ ధన్యవాదాలు చెప్పారు.ఈ విజయంలో భాగస్వాములైన సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, ఎంపీటిసిలు, కౌన్సిలర్లు,కార్యకర్తలు,నాయకులు ఐకమత్యంతో సమిష్టిగా పనిచేయడం వల్లనే ఇంతటి ఘనవిజయం సాధించబోతుందన్నారు.తెలుగుదేశం పార్టీ స్లిప్పులు పంచి,ప్రలోభాలకు గురిచేసి,ఓటర్లను పక్కదారి పట్టించిందని విమర్శలు గుప్పించారు. 2.5 లక్షల ఓట్లు మెజారిటీతో పీ.వి.మిథున్ రెడ్డి విజయం సాధిస్తున్నారని ప్రకటించారు.ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ హెూరాహెూరీగా జరిగిన ఎన్నికలలో పార్టీ విజయం కోసం ప్రతి ఒక్కరూ ఐకమత్యంతో పనిచేశారని కితాబునిస్తూ కృతజ్ఞతలు చెప్పారు.వారి రుణం ఎప్పటికీ తీర్చుకోలేనన్నారు.భవిష్యత్తు లోనూ ఇదే స్ఫూర్తితో వచ్చే ఐదేళ్లు,ప్రజలకు పార్టీ శ్రేణులకు తోడ్పాటును అందిస్తానని స్పష్టం చేశారు.పార్టీ ప్రజాప్రతినిధులను,నాయకులను కలుపుకొని,ప్రజలను సమన్వయం చేసుకొని నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడతానన్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీబీఎస్ఇ ఫలితాల్లో సత్తాచాటిన గోల్డెన్ వ్యాలీ విద్యార్థులు



కురబలకోట,మేజర్‌న్యూస్: సీబీఎస్ఇ విడుదల చేసిన 2023-24 విద్య సంవత్సర పదవ తరగతి ఫలితాలలో గోల్డెన్ వ్యాలీ విద్యాసంస్థలలోని బీఇఎస్ మోడల్ హైస్కూల్ విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించి సత్తాచాటారు. 2023- 24వ సంవత్సరం నందు గోల్డెన్ వ్యాలీ విద్యాసంస్థలలోని సీబీఎస్ఈ 10వ తరగతి ఫలితాలలో ఘన విజయాన్ని సాధించిన విద్యార్థులను విద్యాసంస్థల చైర్మన్ ఎన్.వి.రమణారెడ్డి,సిబిఎస్ఇ స్కూల్ ప్రిన్సిపాల్ కె.వి.రమణ మరియు ఉపాధ్యాయ బృందం తమ ఆనందాన్ని వ్యక్తపరిచి అభినందనలు తెలుపుతూ విద్యార్థులను ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.100 శాతం ఉత్తీర్ణత సాధించడానికి కృషి చేసిన ఉపాధ్యాయులు మరియు విద్యార్థులను ప్రశంసించారు.విద్యార్థులు ఇలాగే భవిష్యత్తులో కూడా తమ ఏకాగ్రత మరియు పట్టుదలతో రాణించాలని విద్యాసంస్థల అధినేత కోరారు.ఎన్.రెడ్డి సాయి చరణ్ 461 మార్కులతో మొదట స్థానం, ఎమ్.వసంత కుమార్ 405 మార్కులతో రెండవ స్థానం,కె.గోపీచంద్ 400 మార్కులతో మూడవ స్థానంలో నిలిచి అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు.

## జమ్మలమడుగు అసెంబ్లీలో 86. 68 శాతం పోలింగ్



జమ్మలమడుగు, మేజర్ న్యూస్: జమ్మలమడుగు అసెంబ్లీ పరిధిలో 86. 68 శాతం మంది ఓటు హక్కును వినియోగించుకున్నారని రిటర్నింగ్ అధికారి ఏ శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ. నియోజ కవర్గంలో మొత్తం 2,42,556 మంది ఓటర్లు ఉన్నారన్నారు. అందులో పురుషులు 1, 02, 789 మంది, మహిళలు 1,07,449 మంది, ఇతరులు ముగ్గురు ఓటు హక్కును వినియోగించుకున్నారన్నారు. మొత్తం మీద 2,10,241 మంది ఓటు వేయగా 86. 68శాతం పోలింగ్ నమోదైందన్నారు

## ఓటింగ్ శాతం పెరగడం టిడిపి విజయానికి సంకేతం

మొదటిపేజీ తరువాయి

సామాన్య ప్రజలు ఎదిరించడం వైసిపి ప్రభుత్వంపై వున్న వ్యతిరేకతకు నిదర్శనమన్నారు.మద్యాహ్నం పోలింగ్ సమయానికే నగరిలో రోజా తనకు సొంత పార్టీ వారే ఓడించడానికి ప్రయత్నం చేస్తున్నారని చెప్పడం ప్రజా వ్యతిరేకతకు కారణమని వివరించారు.రాజంపేట పార్లమెంటులో అత్యధిక మెజారిటీతో కిరణ్ కుమార్ రెడ్డి గెలుస్తారని,వైసిపి వారే భారీగా క్రాస్ ఓటింగ్ చేయడం తమ దృష్టికి వచ్చిందన్నారు.మదనపల్లె అసెంబ్లీలో షాజహాన్ బాషా గెలుపు తథ్యమన్నారు.జూన్ 4 తరువాత ఎన్.డి.ఎ కూటమి ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారం చేయడంతో అన్ని రంగాల్లో ఏపీ ముందంజ వేస్తుందన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా పెరిగిన ఓటింగ్ ద్వారా నిరుద్యోగులు,యువత ప్రభుత్వంపై కసి తీర్చుకున్నారన్నారు.

# వైసిపి ఏజెంట్లపై టిడిపి నాయకుల దౌర్జన్యాన్ని ఖండిస్తున్నాం

## ఎమ్మెల్సీ డి.సి. గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ



బద్వేలు మేజర్ న్యూస్: బద్వేలు నియోజకవర్గం పరిధిలోని చిన్నకేశం పల్లెలో వైసిపి ఏజెంట్ పై టిడిపి నాయకులు చేసిన దౌర్జన్యాన్ని ఖండిస్తున్నామని ఎమ్మెల్యే డాక్టర్ సుధా,ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డి అన్నారు మంగళ వారం స్థానిక నెల్లూరు రోడ్డులో గల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ సుధా, ఎమ్మెల్సీ డి.సి. గోవిందరెడ్డి మాట్లాడారు చిన్నకేశంపల్లె బూతులో తెలుగు దేశం నాయకులు రితీష్ రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఏజెంట్ అయినా మల్లికార్జున రెడ్డి, మీద కార్యకర్త రవీందర్ రెడ్డి మీద దాడి చేయడం హేయమైన చర్యని ఈ దాడిని ఖండిస్తున్నామని అన్నారు రితేష్ రెడ్డి తాత వీరారెడ్డి తల్లి విజయమ్మ గత 30 సంవత్సరాల నుండి అదే విధంగా చిన్నకేశంపల్లి బూతులు లాగా సుమారు 30 బూతులను ఆక్రమించి ఏజెంట్లను, ఓటర్లను భయభ్రాంతులకు గురిచేసి ఆదిక్యాం సాధించి గెలిచేవారినే తెలిపారు 2004 నుంచి ఈ దౌర్జన్యాన్ని అడ్డుకుంటున్నానని తెలియజేశారు. ఈఅనైతిక చర్యల ద్వారా ఓటర్లలో ప్రజల్లో గుర్తింపు రాదని పేర్కొన్నారు. బద్వేలు నియోజకవర్గమంతా ఎన్నికలు ప్రశాంతంగా జరిగిన కేవలం చిన్నకేశం పల్లె బూతులో మాత్రమే ఇలాంటి దౌర్జన్య కాండ జరిగిందని పేర్కొన్నారు. టిడిపి నాయకులు దౌర్జన్యం చేస్తుంటే పోలీసులు అధికారులు సోద్యం చూస్తున్నారని అన్నారు. ఈ దౌర్జన్యం పై పోలీస్ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని ఈ విషయమే కలెక్టర్ తెలియజేశామని తెలిపారు. ఈ విధంగా జరుగుతుందని మా నాయకుడు కేశవరెడ్డి హైకోర్టును ఆశ్రయించి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవా లని కోరినట్లు తెలిపారు. అనంతరం అడా చైర్మన్ గురుమోహన్ మాట్లాడుతూ రితీష్ రెడ్డి జనరల్ ఏజెంట్గా పాస్ తీసుకొని ఇలా దౌర్జన్యానికి పాల్పడరాదని రాబోయే ఎన్నికలలో జనరల్ ఏజెంట్‌గా అర్హత లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో బద్వేలు మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి, వైస్ చైర్మన్ రాచపూడి వెంకట సాయికృష్ణ, వైసిపి నాయకులు గురంపాటి సుందరరామిరెడ్డి, కోట నాగేశ్వర రావు, చెన్న కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

# పోలింగ్‌కు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

## టీడీపి ఎమ్మెల్యే అభ్యర్థి బీటెక్ రవి



పులివెందుల టౌన్. మేజర్ న్యూస్: పులివెందులలో స్వేచ్ఛయుత వాతావరణంలో ప్రశాంతంగా పోలింగ్ కు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు అని టీడీపి ఎమ్మెల్యే అభ్యర్థి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) అన్నారు. మంగళవారం పులివెందుల పట్టణంలోని తెలు గు దేశం పార్టీ కార్యాలయంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ పులివెందులలో స్వేచ్ఛయుత వాతావరణం లో ప్రశాంతంగా పోలింగ్ కు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు ముఖ్యంగా మొదటిసారి ఓటు హక్కు విని యోగించుకున్న యువత, నిరుద్యోగులు, ఉద్యోగులు వందకు వందశాతం పూర్తిస్థాయిలో తెలుగుదేశం పార్టీకి ఓటు వేయడం జరిగిందని అన్నారు. పులివెందులలో ఎప్పుడు జరగని విధంగా స్వేచ్ఛగా సాఫీగా పోలింగ్ జరిగిందని పోలీసులు వైఎస్ జగన్ ముఖ్యమంత్రిగా ఉంటాడనే ఉద్దేశంతో పోలీసు వ్యవస్థ వారికి అనుకూలం గా పని చేశారని అన్నారు. మా ఏజెంట్లు కార్యకర్తలు బాగా నిజాయితీగా పనిచేసి ఈరోజు ప్రజాస్వామ్యాన్ని కాపాడడం జరిగిందని తెలిపారు. మా ఏజెంట్లను ప్రలోభ పెడుతుంటే పోలీసులు ప్రేక్షకపాత్ర వహించారని అన్నారు. పులివెందులలో 20కి పైగా బూతులలో ఎమ్మెల్యే ఓటు టీడీపికి వేసుకొండి ఎంపీ ఓటు వైసీపీ కి వేసుకుంటామని కొంతమంది ఏజెంట్లు ప్రలోభ పెట్టడం జరిగిందని అన్నారు. షర్మిలమ్మ గెలుస్తుం ది అనే ఉద్దేశంతోనే ఎంపీ ఓటు వైసీపీకి వేసుకుంటామని అన్నారని తెలిపారు. కొన్ని సంక్షేమ పథకాలకు ఎలక్షన్ల ముందు డబ్బులు వేయాలని చూసారని ఎలక్షన్ కమిషన్ అడ్డంకుల వల్ల వేయలేక పోయారని, ప్రజల పట్ల చిత్తశుద్ధి ఉంటే ఎలక్షన్ అయి పోయిందని, ఇప్పుడు రెండు మూడు రోజుల్లో ఆ డబ్బులు మొత్తం వేయాలని అప్పుడు వారికి నిజాయితీ ఉన్నట్లు ఒప్పుకోవచ్చనని అన్నారు. సిఎస్‌ని అడ్డం పెట్టుకొని వాళ్ళ కాంట్రాక్టర్లకు ఆ డబ్బులు వేసుకుంటారని ప్రజలకైతే ఆ డబ్బులు వేయరని అనుకుంటున్నామన్నారు.

# ప్రశాంత ఎన్నికలకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

## మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి



పులివెందుల టౌన్. మేజర్ న్యూస్: సార్వత్రిక ఎన్నికల్లో ప్రశాంత పోలింగ్ కు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు మున్సిపల్ ఇంచార్జ్ వైఎస్ మనోహర్ రెడ్డి పేర్కొ న్నారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా సహకరించిన పోలీస్ అధికారులకు, సిబ్బందికి, అలాగే పోలింగ్ అధికారులకు, ఏజెంట్లకు, బూత్ కమిటీ సభ్యుల కు, ధన్యవాదాలు తెలియజేశారు. ఓటింగ్‌లో స్వచ్ఛందంగా పాల్గొన్న ప్రతి ఓటర్ మహాశయులకు, మహిళలు, వృద్ధులు, వికలాంగులు, అన్ని వర్గాల ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు. పులివెందుల మునిసి పాలిటీ పరిధిలో అత్యధికంగా 76.74 శాతం మంది ఓటు హక్కు వినియో గించుకున్నారని అన్నారు. ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# 160 స్థానాల్లో కూటమి విజయం సాధిస్తుంది

## జూన్ 4 నుంచి మదనపల్లెకి అన్నీ మంచి రోజులే

## ఉమ్మడి పార్టీల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషా వెల్లడి



మదనపల్లె,మేజర్ న్యూస్ : జూన్ నెలలో వెలువడే సార్వత్రిక ఎన్నికల ఫలితాలతో మదనపల్లి నియోజకవర్గానికి మంచి రోజులేనని ఉమ్మడి పార్టీల కూటమి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషా పేర్కొన్నారు. మంగళవారం స్థానిక సుభాష్ రోడ్డులో తమ స్వగృహం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టిడిపి నాయకులతో కలిసి అయన మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో వైసిపి విచ్చలవిడిగా డబ్బు పంచి పెట్టిందని విమర్శలు గుప్పిం చారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పెరిగిన ఓట్లే టిడిపి విజయానికి నిదర్శనమని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 160 అసెంబ్లీ స్థానాల్లో కూటమి అభ్యర్థులు విజయం సాధించబోతున్నారని ఆయన జోస్యం చెప్పారు. పోస్టల్ బ్యాలెటులో టిడిపికి 85 శాతం ఓట్లు వచ్చాయిని,వైసీపీ కేవలం 15 శాతానికే పరిమితమయ్యిం దన్నారు. ఎన్నికల సమయం ప్రారంభమైనప్పటి నుంచి తనతో కలసి పని చేస్తూ తన అడుగులో అడుగులు వేసిన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, పార్టీ శ్రేణులకు, అభిమానులకు కృతజ్ఞతలు చెప్పారు. మదనపల్లి నియోజకవర్గంలో పసుపు జెండా ఎగుర వేయడం కోసం అలుపెరగక శ్రమించారని తొందరలోనే అందుకు ఫలితం అందుకోబోతున్నామని విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. వైయస్సార్సీపి ఇసుక మాఫి యా, మద్యం మాఫియా, మెడికల్ మాఫియా,ల్యాండ్ మాపియాల ద్వారా సంపాదించిన డబ్బును ఓటర్లకు పంచి పెట్టినంత మాత్రాన ఎన్నికల్లో తెలుగు దేశం విజయాన్ని అడ్డుకోలేరన్నారు. నియోజక వర్గం వ్యాప్తంగా 1 నుండి 260 వరకు అన్ని పోలింగ్ బూతుల్లోను వైసిపి వెనుక బడిం దన్నారు. ప్రజలంతా తెలుగుదేశం పార్టీని గెలిపించుకోవాలని నిర్ణయానికి వచ్చి ఓట్లు వేశారని వెల్లడించారు. వైయస్సార్సీపిని మరోమారు గెలిపిస్తే తమ భూములు, ఇండ్లు తమకు దక్కవనే ఆందోళన ప్రజల్లో పెరిగిందని, దీంతో పెద్ద ఎత్తున ఓటింగ్ కూడా పెరిగిందన్నారు. ఇందులో భాగంగా పట్టణంలో 14 శాతం వరకు 30 వేల ఓట్లు పెరిగాయని వివరించారు. రాత్రి సుమారు 10.30 గంటల వరకు గ్రామాల్లో టిడిపిని గెలిపించాలనే ఆకాంక్ష తో క్యూలైన్లో వేచి ఉండి ఓట్లు వేశారని గుర్తు చేశారు. మదనపల్లి పట్టణంలో పెరిగి పోయిన ట్రాఫిక్ సమస్య, అసంపూర్తిగా ఆగిపోయిన సమ్మర్ స్టోరేజ్ ట్యాంకుల నిర్మాణ పనులు, తాగునీటి ఇబ్బందులు, కుంటుబడిన అభి వృద్ధి తెలుగుదేశం పార్టీ విజయానికి సోపానాలని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు నాగార్జునబాబు, నాదెండ్ల విద్యాసాగర్, జంగాల వెంకట్రమణ, పణికర్ రెడ్డి, పులి మహాలక్ష్మి, రాధమ్మ దొరస్వామి,కత్తి లక్ష్మన్న, స్వామి వీఆర్ఎస్ఎస్ నాయకులు పొదల నరసింహులు, అంజన్న, యర్రబల్లి వెంకట రమణారెడ్డి, బొమ్మిశెట్టి పురుషోత్తం, డ్యాన్స్ రెడ్డెప్ప, కంచెర్ల మల్లికార్జున నాయుడు, శ్రీనివాసులు నాయుడు, రఘుపతి నాయుడు పాల్గొన్నారు.

# ప్రొద్దుటూరు నియోజకవర్గ ఓటర్లకు కృతజ్ఞతలు, అభినందనలు : రాచమల్లు



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకున్న ఓటర్లకు కృతజ్ఞతలు, అభినందనలు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. మంగళవారం సాయంత్రం వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి స్వగృహంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సోమవారం జరిగిన కలిగిన ఓట్లలో 2లక్షల 17 వేల మంది ఓటు హక్కు వినియోగించుకున్నారని, ముఖ్యంగా మహిళలు, కొత్త ఓటర్లు యువత, యువకులు అధిక సంఖ్యలో ఓటు హక్కు ఉపయోగించుక స్థానిక టూటౌన్ ఎస్ఐ రామకృష్ణ టీడీపీ వారితో డబ్బులు తీసుకొని వారికి తొత్తుగా వ్యవహరించారని అన్నారు. వైకాపాను గెలిపించడానికి నాయకులు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జగన్న పాలనలో బడుగు, బలహీన వర్గాల వారికి చేసిన సంక్షేమ పథకాలు, తాను చేసిన అభివృద్ధికి ఓటు ప్రజలు నాకు ఓటు వేశారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో పోరెడ్డి నరసింహారెడ్డి పాల్గొన్నారు.

# వైఎస్ఆర్సిపిదే ముందంజ

## ఉప మండలాధ్యక్షుడు అన్నా రెడ్డి విజయ భాస్కర్ రెడ్డి



కలసపాడు మేజర్ న్యూస్. కలసపాడు మండలంలో 13 గ్రామ పంచా యతీలకు గాను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముందంజలో ఉంది. గ్రామ పంచాయతీలు వారిగా కలసపాడు పంచాయతీలో 800 వైఎస్ఆర్సిపి మెజా రిటీ రాజుపాలెం పంచాయతీ 900 చెన్నుపల్లి పంచాయతీ 200. రామా పురం పంచాయతీ 500. తంబళ్లపల్లె పంచాయతీ 500. తెల్లపాడు పంచా యతీ 500. మహానంది పల్లె పంచాయతీ 300 పుల్లారెడ్డి పల్లె పంచాయతీ 300 పెండ్లిమర్రి పంచాయతీ 150 పిడుగుపల్లె పంచాయతీ 400. చింతలపల్లి పంచాయతీ 100. లింగారెడ్డి పల్లె పంచాయతీ 300. శంకవరం పంచాయతీ 400 దాదాపుగా మండలం మొత్తము 5 వేలకు పై మాట అని వైఎస్ఆర్సిపి ఉప మండల అధ్యక్షుడు అన్నా రెడ్డి విజయభాస్కర్ రెడ్డి విలేక రుల సమావేశంలో తెలియజేశారు. ముఖ్యంగా జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే ఓటరు శాతం పెంచిందని ఖచ్చితంగా మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అవుతాడని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కలసపాడు వైసిపి నాయకుడు రాంబాబు కలసపాడు వైఎస్ఆర్సిపి బూత్ కన్వీనర్ ఖాతా సుబ్బారెడ్డి బ్రాహ్మణ పల్లె పాపయ్య. వైఎస్ఆర్సిపి యువనాయకుడు గంగరాజు యాదవ్ పాల్గొన్నారు.

## ముదిశెట్టి వేణుగోపాల్ భౌతికకాయానికి నివాళులు అర్పించిన సుగవాసి ప్రసాద్ బాబు

వీరబల్లి మేజర్ న్యూస్ : వీరబల్లి మండలం లో మంగళవారం మట్లి గ్రామం తొగట పల్లెలో టీడీపీ కార్యకర్త ముదిశెట్టీ వేణుగోపాల్ గుండెపోటుతో మరణించిన విషయం తెలిసి రాష్ట్ర టీడీపీ కార్య నిర్వాహక కార్యదర్శి టీటీడీ పాల కమండలి మాజీ సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు వెళ్లి బౌతికకాయానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా సుగవాసి ప్రసాద్ బాబు మాట్లాడుతూ వేణుగోపాల్ టిడిపికి చేసిన సేవలు మరవలేనివన్నారు.





## 16న ఆలయ భూములు కౌలుకు వేలం

రాజుపాళెం, మేజర్‌న్యూస్: పగిడాల గ్రామంలో వెలిసి ఉన్న శ్రీ చెన్నకేశవ,ఈశ్వర, ఆంజనేయస్వామి దేవాలయాలకు సంబంధించిన భూములను కౌలుకు వేలం నిర్వహిస్తున్నట్లు దేవస్థానముల కార్య నిర్వహణ అధికారి కె రామచంద్రచార్యులు తెలిపారు ఈనెల 16న గురువారం ఉదయం 11 గంటలకు ఈ ఆలయాలకు సంబంధించిన భూములను ప్రొద్దుటూరులోని శ్రీ నారాయణ రంగయ్య గారి సత్రంలో కౌలుకు వేలంపాట జరుగుతుందన్నారు.ఈ వేలం పాటలో పాల్గొనే పటాదారులు రూ 10,000 వేలు ధరవత్తు చెల్లించాలన్నారు.వేలంలో నిర్వహించే 68.22 ఎకరాల భూమిని హెచ్చు పటాదారునికి మూడు ఏళ్ల పాటు కౌలుకు భూమిని సాగు చేసుకోవచ్చన్నారు

## ఓటర్లందరికి ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే , ఎమ్మెల్సీలు



పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ : బద్వేల్ నియోజకవర్గంలో పాల్గొన్న ఓటర్లకు మరియు ప్రజలకు వైయస్సార్సీపి ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి సుధా మరియు ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోమవారం జరిగిన పోలింగ్ లో సుదూర ప్రాంతాల నుండి తరలివచ్చి, ప్రజా స్వామ్యం లో ఓటు హక్కు మా భాద్యత అని భావించి అందరూ కలిసికట్టుగా పాల్గొని మీయొక్క తీర్పును వ్యక్తపరిచినందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగంగా ఎన్ని కుట్రలు ,కుతంత్రాలు జరిగిన ఏ మాత్రం భయపడకుండా ప్రతినిత్యం వైస్సార్సీపీ గెలుపు కోసం, మరియు జగనన్న ను సీఎం చేసుకోవడం కోసం, ఎన్నికల ప్రక్రియ మొదలైనప్పటి నుండి పోలింగ్ ముగిసే వరకు, ప్రతి వైసీపీ కార్యకర్త, నాయకులు అలుపెరుగని బాటసారిలాగా, ఈ ఎన్నికల కురుక్షేత్ర పోరాటంలో కృషిచేసిన వైఎస్ఆర్సిపి నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు . ఎన్నికలలో ఎటువంటి అవంచానీయ సంఘటనలు జరగకుండా సహకరించిన పోలీస్ అధికారులకు మరియు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా వారికి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ నియోజకవర్గ యువ నాయకులు ఆదిత్య రెడ్డి, బద్వేల్ మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి, గురు మోహన్, నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త రమణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సార్వత్రిక ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకున్న అందరికి అభినందనలు

**- ఇండియా కూటమికి మద్దతు ఇచ్చిన వారికి ధన్యవాదములు**

**- సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు**



మదనపల్లి మేజర్ న్యూస్ : 13వ తేదీన జరిగిన పోలింగ్లో ఎండను సైతం లెక్కచేయకుండా అర్ధరాత్రి వరకు క్యూలో నిలబడి ఓటు వేసిన లక్షలాదిమంది జిల్లా ప్రజలకు సిపిఎం అన్నమయ్య జిల్లా కమిటీ తరపున ఆ పార్టీ జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు ధన్యవాదాలు తెలిపారు. మంగళవారం స్థానిక సీపీఎం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో రాజంపేట పార్లమెంటు, అరు అసెంబ్లీ నియోజకవర్గాలు సహా ఇండియాబ్లాక్ లోని సిపిఐ, కాంగ్రెస్ పార్టీలకు ఓటేసిన ప్రజలకు, శ్రేయోభిలాషులకు ఎన్నికల్లో పనిచేసిన కార్యకర్తలు, నాయకులకు సిపిఎం అభినందనలు తెలియజేస్తున్నదని అన్నారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం, ప్రజల తరఫున నిరంతరాయంగా పనిచేసిన పౌర సంఘాల నాయకులకు జిల్లా కమిటీ కృతజ్ఞతాభివందనాలు తెలియజేస్తున్నదని వివరించారు. లౌకికత్వ పరిరక్షణ కోసం ఎన్నికల్లో పనిచేసిన వివిధ ప్రజాసంఘాలు ప్రత్యేకించి జర్నలిస్టులకు ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికల్లో తీర్పు ఎలా ఉన్నప్పటికీ జిల్లా ప్రజల తరఫున సిపిఎం నిరంతరాయంగా నిలబడి భవిష్యత్తులో కూడా పోరాడుతుందని హామీ ఇచ్చారు.


## టిడిపి నగర ఉపాధ్యక్షులుగా
# పడుచూరి వెంకటేశ్వర్లు



కడప అర్బన్, మేజర్‌న్యూస్: నగరానికి చెందిన ఆర్యవైశ్యుడు, ఆంధ్ర ప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ పొలిటికల్ వైస్ చైర్మన్ పడుచూరి వెంకటేశ్వర్లును కడప తెలుగుదేశం పార్టీ నగర ఉపాధ్యక్షునిగా నియమిస్తున్నట్టు ఆ పార్టీ ప్యాలీట్ బ్యూరో సభ్యులు, కడప పార్లమెంట్ అధ్యక్షులు, రెడ్డప్ప గారి శ్రీనివాసులరెడ్డి తెలుపుతూ పడుచూరి వెంకటేశ్వర్లు కు నియామక పత్రం అందించారు, ఈ సందర్భంగా శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ పడుచూరి వెంకటేశ్వర్లు ఆర్యవైశ్యులలో చురుకైనా కార్యకర్త అని మంచి వాగ్దాటి కలిగిన వ్యక్తి అని ఇలాంటి వారు ఆర్యవైశ్యులు రాజకీయాలలో చురుగ్గా పాల్గొనాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నగరానికి చెందిన ఆర్యవైశ్యులు పడుచూరి వెంకటే శ్వర్లు శుభాకాంక్షలు తెలిపారు.

## మేనత్తను కత్తితో పొడచిన మేనల్లుడు

**బాధితురాలని జిల్లా ఆసుపత్రికి తరలించిన కుటుంబీకులు**



మదనపల్లె మేజర్ న్యూస్ :అన్నమయ్య జిల్లా, మదనపల్లెలో ఇంట్లో ఒంటరిగా ఉన్న మేనత్తపై ఆమె మేనల్లుడు కత్తితో పొడచి హత్యాయత్నానికి పాల్పడ్డాడు. కలకలం రేపిన ఘటనపై టూ టౌన్ పోలీసులు తెలిపిన వివరాలు.. స్థానిక మంజునాథ కాలనీలో ఉండే శంకర భార్య సావిత్రమ్మ (45) కూలి పనులతో జీవనం సాగి స్తోంది. ఈ క్రమంలో ఆమె మంగళవారం కూలి పనులకు వెళ్లకుండా ఇంట్లో ఒంటరిగా ఉండగా సావిత్రమ్మ మేనల్లుడు లోకేష్ ఇంట్లోకి చొరబడి, నోరు అనగబట్టి కత్తితో మెడ, గొంతు, పొత్తి కడుపులో పొడిచి హత్యాయత్నానికి పాల్పడ్డాడు. దాడిలో తీవ్రంగా గాయపడి బాధితురాలు కేకలు వేయడంతో స్థానికులు గుమ్మ గూడి బాదితురాలిని లోకేష్ భార్య నుంచి కాపాడి, వెంటనే జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు సావిత్రమ్మకు మెరుగైన వైద్యం అందించడంతో ప్రాణాపాయం తప్పి కోలు కుంటోంది. ఘటన పై రెండవ పట్టణ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## భక్తుల కోరికలు తీర్చే కల్పతరువు

**వేడుకగా గంగాజయంతి ఉత్సవాలు**



రాజుపాళెం, మేజర్‌న్యూస్: అనాదిగా గ్రామ దేవత గంగమ్మ ఇక్కడ భక్తుల కోరికలు తీర్చే కల్పతరువుగా నిలిచి ఉంది.అమ్మవారి దీవెనల కోసం మహిళలు నీరాజనం పలికారు మంగళవారం అర్కటవేముల గ్రామంలోని పాత గంగమ్మ ఆలయంలో జయంతి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రతి ఏటా ఈ ఆలయంలో గంగాజయంతి ఉత్సవాలను నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది ఉదయం నుండి గ్రామ దేవతకు అభిషేకాలు కుంకుమార్చనలు పూజలు నిర్వహించారు గంగా జయంతి సందర్భంగా ప్రత్యేక అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. అమ్మవారి పారాయణం,భజన సంకీర్తనలతో ఆలయం మారుమోగిపోయింది మధ్యాహ్నం పెద్ద ఎత్తున భక్తులకు అన్నదాన కార్యక్రమం జరిగింది

## 15న వెల్లాలలో తలనీలాల వేలంపాట

రాజుపాళెం,మేజర్‌న్యూస్: త్రేతా యుగం నాటి చరిత్ర కలిగిన వెల్లాల శ్రీ చెన్నకేశవ, సంజీవరాయ స్వామి ఆలయానికి సంబంధించి ఈనెల 15న బుధవారం ఉదయం 10 గంటలకు తల నీలాల వేలంపాట నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి బి.వి నరసయ్య తెలిపారు. దేవస్థానం ఆవరణంలో జరిగే వేలం పాటలో పాటదారుడు రూ1.00.000 లక్ష రూపాయలు ధరావత్తు నగదు రూపంలో చెల్లించి వేలంలో పాల్గొనాలన్నారు. వేలంలో పాల్గొన్న హెచ్చు పటాదారునికి భక్తులు సమర్పించిన తల నీలాలను ఏడాది పాటు పోగు చేసుకోవచ్చునన్నారు.

## ప్రారంభమైన శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి జయంతి ఉత్సవాలు



మదనపల్లె, మేజర్‌న్యూస్ : ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి జయంతి ఉత్సవాలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య మహిళా సంఘం, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 14 నుండి 20వ తేదీ వరకు ఈ ఉత్సవాలు జరుగనున్నాయి.ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం సభ్యులు మాట్లాడుతూ అమ్మవారి జయంతి ఉత్సవాలలో భాగంగా 14వ తేదీ సుప్రభాతం,గణపతి పూజ, శ్రీవాసవి సహస్రనామ పారాయణం,15వ తేదీ అభిషేకం,అలంకరణ శ్రీ లలితా సహస్రనామ పారాయణం,16వ తేదీ అభిషేకం,నిత్య కైంకర్యం,శ్రీ వాసవి సహస్రనామ పారాయణం,17వ తేదీ చిన్నారి దేవత శ్రీయ,గాన కచేరి అన్నమాచార్య కీర్తనలు తదితర కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఈనెల 18వ తేదీ (శనివారం) అమ్మవారి జయంతిని పురస్కరించుకుని శ్రీప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానం నుండి కన్యకలు, దంపతులచే గంగ తెచ్చుట, స్వస్తివాచనం కలశ స్థాపన,నవగ్రహ పూజ, అమ్మవారికి పంచామృతాభిషేకం, విశేష అలంకారం, గణపతి హెూమం నవగ్రహ హెూమం,మృత్యుంజయ హెూమం,వాసవి మాత మూలమంత్ర హెూమం,పూర్ణాహుతి,మహా మంగళ హారతి,తీర్థ ప్రసాద వినియోగం తదితర కార్యక్రమాలను నిర్వహిస్తారు.ఆర్యవైశ్య యువకులచే ఆర్యవైశ్య హాస్టల్ నుండి ఉదయం 10 గంటలకు భారీ బైక్ ర్యాలీ ప్రారంభమవుతుంది.అదేరోజు పుష్ప పల్లకిపై నాణేలు,బాణసంచాలతో అంగరంగ వైభవంగా అమ్మవారిని ఊరేగిస్తామన్నారు. అమ్మవారి గుడి నుండి నెహ్రూబజార్, కమ్మవీధి, శాస్త్రీ వీధి, నెహ్రూబజార్,అప్పారావు వీధి,దక్నిపేట,ఆర్.ఆర్.వీధి,చిత్తూరు బస్టాండ్,టౌన్ బ్యాంకు సర్కిల్,సి.టి.యం.రోడ్డు ఈస్ట్ కొత్తపేట,సుభాష్ రోడ్,సాయిబాబా గుడి, సబ్‌కలెక్టర్ ఆఫీస్ మీదుగా ఈ ఊరేగింపు సాగుతుందన్నారు. మధ్యాహ్నం 1 గంటకు ఆర్యవైశ్య కళ్యాణమండపం నందు భోజనం వసతి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.19వ తేదీ అమ్మవారి శయనోత్సవం,20వ తేదీ అమ్మవారి జయంతి ఉత్సవాలు ముగింపు కార్యక్రమం జరుగుతుందన్నారు. కావున అమ్మవారి జయంతి ఉత్సవాలకు ఆర్యవైశ్య కుల బాంధవులు, పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో హాజరై తీర్థప్రసాదాలు స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని విజ్ఞప్తి చేశారు.

# రెచ్చిపోతున్న ఇసుక మాఫియా

**అనధికార గుడారాల ఏర్పాటు - వేల రూపాయలు దోచుకుంటున్న మాఫియా**
**- కన్నెత్తి చూడని ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖ**




సిద్ధవటం, మేజర్‌న్యూస్ :సిద్ధవటం మండలం దేగనివారిపల్లి టక్కోలి పెన్నా నదిలో రాత్రి పగలు తేడా లేకుండ ఇసుక అక్రమ రవాణా యధేచ్ఛగా చేస్తూ రూ. లక్షలు సంపాదిస్తున్నారు. వేలాపాలా లేకుండా ఇష్టారాజ్యంగా అక్రమ ఇసుక రవాణా దెబ్బకు సమీపంలో ఉండే ప్రజలు కూడా హడలిపోతున్నారు. రైతులు బోర్లు వద్ద ఇసుక గోతులు తీయడంతో భూగర్భ జలాలు అంతరించిపోయి రైతు పొలాలకు నీరు లేకుండా పోతుందని రైతులు గోడు వెళ్ళబోసుకుంటున్నారు. పెన్నా నదిలో పల్లె ప్రాంతాలకు నడుచుకుంటూ తమ గ్రామాలకు వెళ్తున్న ప్రజలకు ఇసుక గోతులు వల్ల ఇబ్బందులు వస్తున్నాయని, ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుక మాఫియా విచ్చల విడిగా చెలరేగిపోతూ, అక్రమంగా సొమ్ము చేసుకుంటూ విచ్చలవిడిగా పెన్నా నది ప్రాంతాల్లో తవ్వకాలు జరుపుతూ ప్రభుత్వ ఆదాయాన్ని గండి కొడుతున్నారని ఆ ప్రాంత రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇసుక అక్రమ రవాణా అరికట్టే ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖ అధికారులు జాడ కనపడడం లేదని రైతాంగం ఆవేదన వ్యక్తం చేశారు. ఇసుక మాఫియా డాన్ అరికట్టే అధికారులు లేరా అంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

రాత్రి వేళలో అక్కడే గుడారాలు ఏర్పా టు చేసు కొని అధికారులు ఎవరైనా వస్తే సమాచారాన్ని సేకరించడానికి ఇసుక మాఫి యా అక్రమ దారులు ద్విచక్ర వాహనాల్లో తిరుగుతూ అధికారులు జాడ పసిగ డుతూ కాపు కాస్తున్నారని, అధికారులు ఇసుక మాఫియా అరికట్టాలని పెన్నా నది పరివాహ ప్రాంతాల్లో ఉన్న రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

# సిద్ధవటంలో అన"కొండలు"

సిద్ధవటం, మేజర్ న్యూస్ : కడప జిల్లా రాజంపేట నియోజకవర్గం సిద్ధవటం మండలంలో అనకొండలు పేట్రేగిపోతున్నాయి. అనకొండలు అంటే మనుషుల్ని మింగేసి పాములు అనుకునేరు కానే కాదు, ఇవి కొండలను, గుట్టలను, ఇసుకను మింగేసి అనకొండలు.సిద్ధవటం మండల పరిధిలోని శేఖరాజు పల్లి గ్రామ పంచాయతీ కొండ ప్రాంతాల్లో ఖనిజ సంపద రాత్రి వేళల్లో తరలిపోతుంది. జెసిబి యంత్రాలతో కొండలు పిప్పి చేస్తూ,అక్రమంగా గ్రావిల్ తరలిస్తూ,వేల రూపాయలు సంపాదిస్తున్నారని మండల పరిధిలోనీ ప్రజలు చర్చించుకుంటున్నారు.సామాన్య ప్రజలకు ఇంటి అవసరాలు నిమిత్తమై పునాదులకు మట్టి కూడా దొరకడం లేదని, ధనవంతులకు, అక్రమ దారులకు యదేచ్ఛగా రాత్రి వేళల్లో కొండ సంపద తరలిస్తూ,సొమ్ము చేసుకుంటున్నా అధికారులు నిమ్మకు నీరుతున్నట్లు వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఇసుక మాఫియా గ్యాంగ్ దేగనివారిపల్లి, లింగంపల్లి, పెన్నా నది నుండి అక్రమంగా ఇసుక తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.ఒంటిమిట్ట మండలం పెన్నా నది నుండి అక్రమ రవాణా మోహిద్దీన్ సాహెపల్లి,బ్రాహ్మణ పల్లె, ముమ్మడి గుంటపల్లి పల్లె ప్రాంతాల మీదుగా రాత్రి వేళల్లో తరలిస్తూ భారీగానే వెనకేసుకుంటున్నారు.ఒకవేళ అధికారులు ఎవరైనా దాడులు చేసి పట్టుకుంటే ఉమ్మడి కడప జిల్లాలో ఉన్న ఒక అధికార పార్టీ నేత ఫోన్ కాల్ తో వాహనాలు వదిలిపెడుతున్నారని మండల పరిధిలో ప్రజలు ఆరోపిస్తున్నారు.



సంబంధించిన అధికారులు అక్రమ దారులపై నిఘా పెట్టి ప్రభుత్వ ఖనిజ సంపదను తరలిస్తున్న వారిపై ఉక్కు పాదం మోపాలని పలువురు ప్రజలు కోరుతున్నారు. లేకపోతే ఈ అనకొండల దెబ్బకి కొండలు,గుట్టలు ఇసుకే కాదు మట్టి కూడా మాయమయ్యే అవకాశాలు ఉన్నాయని జోరుగా అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. చూడాలి అధికారులు అరికడతారో లేక ఆక్రమణ దారులతో కుమ్మక్క అయితారో వేచి చూడాలి మరి.

## ప్రైవేట్ ట్రావెల్స్ ను అరికట్టడంలో రవాణాశాఖ విఫలం

**పి.డి.ఎస్.యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న**

అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్: ఎన్నికల పేరుతో ప్రైవేట్ ట్రావె ల్స్ అధికంగా చార్జీలు వసూలు చేస్తున్నారని ,ఏపీఎస్ఆర్టీసీ కంటే అదనంగా రెండింతలు ఆన్ లైన్ యాప్ లు ద్వారా చేర్చి బహిరంగంగా టికెట్ ధరులు ప్రయాణికులు నుండి ప్రైవేట్ ట్రావెల్స్ వసూలు చేస్తున్న అన్నమయ్య జిల్లాకు చెందిన రవాణా శాఖ అధికారులు చోద్యం చూడడం వెనుక ఆంతర్యం ఏమిటని పిడిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న ప్రశ్నించారు. లక్కిరెడ్డిపల్లె మండలం దప్పేపల్లె గ్రామ పంచాయతీ జాండ్రపల్లెలో మంగళ వారం నాడు సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికలు సందర్భంగా ఆసరా చేసుకొని వివిధ ప్రాంతాల నుంచి నగరాలలో స్థిరపడిన వారు తమ స్వగ్రామల నుండి తిరుగు ప్రయాణంలో ప్రైవేట్ ట్రావెల్స్ యాజమాన్యాలు ఏపీఎస్ఆర్టీసీ టికెట్ ధరలకు అనుగుణంగానే ప్రైవేట్ ట్రావెల్స్ టికెట్ ధరలు ఉండాలని ఎన్నికల అధికారులు చెప్పినప్పటికీ వాటి నిబంధనలను తుంగలో తొక్కి ఆర్టీఓ మరియు రవాణా శాఖ అధికారులు ప్రైవేట్ ట్రావెల్స్ యాజమాన్యాల నుండి లక్షలాది రూపాయలు మామూళ్లు తీసుకున్నారని ఆరోపణ చేశారు.అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి నుండి విజయవాడకు, రాయచోటి నుండి హైదరాబాద్ కు, రాయచోటి నుండి బెంగళూరుకు ఆర్టీసీ బస్సుల కంటే రెండింతలు అదనంగా ప్రవేట్ ట్రావెల్స్ యాజమాన్యాలు ప్రయాణికుల నుండి బహిరంగంగా వివిధ యాప్ లు ద్వారా ఆన్ లైన్ లో చేర్చి ఇలా దోపిడీకి గురి చేస్తున్న, రవాణా శాఖ అధికారులు పట్టినట్లు వ్యవహరించడం సరైనది కాదన్నారు.జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని ప్రయాణికుల నుండి ప్రైవేట్ ట్రావెల్స్ అధిక టికెట్ ధరలను నియంత్రించాలని ఆర్టీసీ ప్రకారమే టికెట్ వసూలు చేసేటట్టు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పిడియస్‌యు నాయకులు ఈశ్వరయ్య, స్వరూప్ తేజ, చంద్రశేఖర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# క్రమమట్టి తవ్వకాలకు నిలయంగా కనుమలోపల్లి

**రాత్రి వేళలో గుట్టు చప్పుడు కాకుండా యదేచ్ఛగా తవ్వకాలు**



సిద్ధవటం, మేజర్‌న్యూస్ : సిద్ధవటం మండలం కనుమలోపల్లి రెవిన్యూ పొలం సర్వేనెంబర్ 66/సి కడప చెన్నై నేషనల్ హైవే పక్కన రాత్రి వేళల్లో యదేచ్ఛగా జెసిబి యంత్రాలతో టిప్పర్లతో మట్టి తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. అక్రమార్కులపై రెవిన్యూ యంత్రాంగం తవ్వకాలు జరగకుండా జెసిబి యంత్రంతో మట్టి తవ్వకాలు జరిగే ప్రాంతంలో అడ్డుకట్ట వేసినా మట్టి అక్రమార్కులు తొలగించారు. పెద్దపల్లి గ్రామపంచాయతీ వీఆర్వో పిసి నాని ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక వీఆర్వో మాట్లాడుతూ రాత్రి వేళల్లో అక్రమార్కులు మట్టి తరలించకుండా మాపై అధికారులు ఆదేశాల ప్రకారం మంగళవారం సాయంత్రం జెసిబి యంత్రంతో మట్టి తరలించే వాహనాలు వెళ్లకుండా కాలువ తీశామని, మట్టి తరలించే అక్రమార్కులు కాలువ పూడ్చి వేయడం తగదని, రాత్రి వేళలో మట్టి తవ్వకాలు జరిపితే వాహనాలు సీజీ చేస్తామని అన్నారు. రాత్రి వేళలో ఈ ప్రాంతంలో తవ్వకాలు జరగకుండా పూర్తిగా నిఘా ఏర్పాటు చేశామని తెలియజేశారు.

## కరెంటు తీగలు తప్పించండి మహాప్రభో

**విద్యుత్ షార్ట్ తో దెబ్బతింటున్న అరటి తోట**
**ఓ రైతన్న గోడు**



సిద్ధవటం, మేజర్‌న్యూస్: తమ పొలం గుండా చేతికదే ఎత్తులో ఉన్న కరెంటు తీగలను తొలగించి తమకు ఇబ్బంది లేకుండా చూడాలని రైతు విద్యుత్ అధికారులను వేడుకుంటున్నారు. సిద్ధవటం మండలం పెద్దపల్లి గ్రామ పంచాయతీ రామస్వామి పల్లె నందు అరటి సాగు చేస్తున్న రైతు కడితం వెంకటరమణ మాట్లాడుతూ రైతు లేనిదే రాజ్యం లేదంటారు మరి అలాంటి రైతుల కష్టాలు వచ్చినప్పుడు ఎన్నిసార్లు విద్యుత్ అధికారులకు మొరపెట్టుకున్న మా సమస్య తీర్చలేదని, నేను సాగు చేస్తున్న నా సొంత పొలం అరటి తోటలో విద్యుత్ తీగలు కిందకు వేలాడుతూ ఉన్నాయని, పంటకు నీళ్లు కట్టుకోవాల అన్న కూడా భయభ్రాంతులకు గురవుతున్నామని ,విద్యుత్ షార్ట్ ఎక్కడ వస్తుందో అనిప్రాణాలకు ముప్పు ఉందని పదే పదే అధికార దృష్టికి తీసుకెళ్లినా కూడా ప్రయోజనం లేదని రైతు వెంకటరమణ శుక్రవారం ఆవేదన వ్యక్తం చేశారు .పంట సాగు చేయడానికి అప్పులు తెచ్చామని విద్యుత్ షార్ట్ తో పంటలు నాశనం అవుతున్నాయని, కరెంటు తీగలు వేలాడుతూ ఉన్నాయని దాని వల్ల మాకు ప్రాణహాని కలిగే అవకాశం ఉందని విద్యుత్ అధికారులు వెంటనే రైతుల పట్ల స్పందించి సమస్య పరిష్కారం చేయాలని రైతు ఆవేదన వ్యక్తం చేశారు.

## మైదుకూరు ఎమ్మెల్యే రఘురామిరెడ్డిపై కేసు

మైదుకూరు మేజర్‌న్యూస్: మైదుకూరు వైసీపీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డిపై కేసు నమోదైంది. ఎమ్మెల్యేతో సహా 11 మంది అనుచరులపై పోలీసులు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు. సోమవారం పోలింగ్ సందర్భంగా చాపాడు మండలం చిన్నగులవలురులో ఇద్దరు టీడీపీ ఏజెంట్లపై వైసీపీ కార్యకర్తలు దాడి చేశారు. దీంతో ఇద్దరు టీడీపీ ఏజెంట్లు ప్రాణాపాయ స్థితిలో ఉన్నారు. ఈ ఘటనలో ఎమ్మెల్యే రఘురామిరెడ్డితో సహా 11 మందిపై చాపాడు పోలీసులు కేసు నమోదు చేశారు

# ప్రమాదకరంగా మారిన బహుదా కాలువపై బ్రిడ్జి

## రోడ్డు క్రింది భాగాన కోతకు గురైన మట్టి మరమ్మత్తులు చేయాలని ప్రజల విజ్ఞప్తి



నిమ్మనపల్లె, మేజర్‌న్యూస్: మదనపల్లి నియోజకవర్గం,నిమ్మనపల్లి మండలం, రెడ్డివారిపల్లి గ్రామ పంచాయతీ, యర్రాతివారిపల్లి నుంచి అయ్యవారిపల్లి వెళ్లే రోడ్డు ఒక కిలోమీటర దూరంలో గతంలో కురిసిన భారీ వర్షాలకు బ్రిడ్జి కొట్టుకుపోకుండా ఇసుక సంచులతో నింపి ఉంచారు.అయితే ఇటీవల వంతెన క్రింది భాగాన వేసిన ఇసుక సంచులు చిరిగిపోవడంతో రోడ్డు క్రింద భాగం ఖాళీ అయ్యింది.ఈ మార్గంలో రైతులు పండించిన టమోటోలు,ఉద్యానవన పంటలు, కూర గాయాలు, స్కూల్ బస్సులు రాకపోకలు సాగిస్తున్నాయి.ప్రస్తుతం మండలంలో వర్షాలు కురవడం మొదలు కావడంతో రోడ్డు భద్రతపై సమీపంలోని గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయ్యవారిపల్లి నుంచి మదనపల్లికి రాకపోకలు సాగించే ప్రజలకు ప్రధాన మార్గం కావడంతో సంబంధిత అధికారులు యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తు పనులు పూర్తి చేయాలని కోరుతున్నారు.సుమారు 30 కిలోమీటర్ల దూరం నుండి వర్షాలు పడితే బహుదా కాలువ ద్వారా ప్రాజెక్టులోని నీరు చేరుతుంది.వర్షాలు అధికంగా కురిస్తే రోడ్డుపై భాగంలో మీటర్ ఎత్తు వరకు నీటి ప్రవాహం ఉంటుంది.ఎడారిలో సుమారు ఆరు నెలలు ఈ మార్గంలో వంతెన క్రింద నీటి ప్రవాహం కొనసాగుతుంది.ఇదే మార్గంలో మరోచోట మలుపు వద్ద రోడ్డుపైన వర్షపు నీరు ప్రవహిస్తూ క్రింది భాగం మొత్తం మట్టి కోతకు గురైంది. దీనిపై స్థానిక ప్రజాప్రతినిధులు,అధికారులు చర్యలు చేపట్టాల్సి వుంది.

# రైల్వే కోడూరులో మార్పు ఖాయమా?

మొదటిపేజీ తరువాయి

చేకూరి అవకాశం మెండుగా ఉంది. ముఖ్యంగా ఎవరి బలం అయితే వైసీపీకి అండగా నిలిచిందో అదే బలం ప్రస్తుత ఎన్నికల్లో వైసిపి గెలుపు పై అనుమానాలు రేకెత్తిస్తుంది. అలాగే టిడిపి ఇన్చార్జిగా ముక్కా రూపానంద రెడ్డి బాధ్యతలు చేపట్టడంతో పలువురు ఆయన వైసీపీలో ఉన్నప్పుడు ఉన్న పరిచయాలతో వైసీపీ పార్టీలో ఉంటూనే కూటమికి మద్దతుగా పని చేశారని జోరుగా అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మరి చూడాలి జూన్ 4వ తేదీన వెలువడే ఫలితాలలో ఎవరు ఎక్కడ వైసీపీకి హ్యాండ్ ఇచ్చి, కూటమికి మద్దతు పలికారు స్పష్టంగా తెలిసిపోతుంది.

**ఐదు మండలాలలోనూ ఎవరికి మెజార్టీ?**

రైల్వే కోడూరు నియోజకవర్గంలోని ఐదు మండలాలలో ఎవరికి ఎంత మెజార్టీ వస్తుందని అందరూ లెక్కలు కడుతున్నారు. రైల్వే కోడూరు మండలం లో జనసేన అభ్యర్థికి భారీ మెజార్టీ వస్తుందని, అలాగే చిట్వేలి మండలంలో కూడా మంచి మెజార్టీ జనసేనకు వస్తుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇక ఓబులవారిపల్లి మండలంలో నువ్వా నేనా అనేలా ఎన్నికలు జరిగినా జనసేనకే మెజార్టీ వస్తుందని, టిడిపి నాయకుల కృషితో ఇక్కడ మెజార్టీ కచ్చితంగా వస్తుందని పలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. వైసీపీకి కంచుకోటలైన పుల్లంపేట, పెనగలూరు మండలాలలో ఈసారి వైకాపాకు గత ఎన్నికల్లో వచ్చినట్లు భారీ మెజార్టీ సాధ్యం కాదని, ముఖ్యంగా పెనగలూరు మండలంలో కూటమి భారీగా బలపడడం, అందుకు అనుగుణంగా చాలామంది వైకాపా నాయకులు అంటీ ముట్టినట్లు వ్యవహరించడంతో పెనగలూరు మండలంలో ఈసారి హెూరాహెూరి తప్పదని పలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇక పుల్లంపేటలో కూడా నువ్వా నేనా అనే రీతిలో ఎన్నికలు జరిగినా వైసీపీకి స్వల్ప మెజార్టీ వస్తుంది కానీ గత వైభవం మాత్రం దక్కదని పలువురు చర్చించుకుంటున్నారు. మరి ఈ ఐదు మండలాల లెక్కలను, ఓటర్ల అభిప్రాయాలను, నాయకుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుంటే ఈసారి రైల్వే కోడూరు నియోజకవర్గంలో మార్పు ఖాయమని సంకేతాలు, అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మరి వైయస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలపై ఆశలు పెట్టుకొని ఎన్నికల బరిలోకి దిగిన వైకాపాకు సంక్షేమ పథకాల లబ్ధిదారులు మద్దతు ఇచ్చారో లేక కూటమి వైపు మొగ్గు చూపారో తెలియాలంటే జూన్ 4 వరకు వేచి ఉండవలసిందే. మరి ఎవరి అంచనాలు ఎలా ఉన్నా, ఎవరి లెక్కలు ఎలా ఉన్నా ఓటర్ దేవుళ్ల ఆశీర్వాదం ఎవరికి దక్కిందో ఇప్పటికే చాలామంది నాయకులకు స్పష్టమైన సమాచారం ఉన్న లెక్కలతో సహా బయటపడాలంటే మూడు వారాలు ఆగాల్సిందే. మరి జూన్ 4వ తేదీ గాజు గ్లాసు గలగల అంటుందో లేక ఫ్యాన్ జోరు రైల్వే కోడూరులో కొనసాగుతుందో వేచి చూద్దాం.

# కడప అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో సెక్షన్ 144 అమలు

మొదటిపేజీ తరువాయి

ఈ నియమ నిబంధనలు ఏ వ్యక్తి అయినా పాటించకపోతే ఐపిసి సెక్షన్ 188 కింద శిక్షార్హులు అవుతారని డి.ఎస్పీ ఎం.డి షరీఫ్ తెలిపారు తదుపరి మే నెల ఒకటో తేదీ నుంచి 31 వ తేదీ వరకు కడప పోలీసు సబ్ డివిజన్ పరిధిలో సెక్షన్ 30 పోలీసు యాక్టు అమలులో ఉంటుందని ఆయన తెలిపారు. ఎలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలు, నిరసన కార్యక్రమాలు చేపట్టాలంటే 24 గంటల ముందు లిఖితపూర్వకంగా పోలీసు వారికి అర్జి ఇచ్చి వారి నుండి ముందస్తు అనుమతి తీసుకోవాలి. అలా కాని పక్షములో చట్టపరమైన చర్యలకు బాధ్యులు అవుతారని కడప డి.ఎస్పీ ఎం.డి షరీఫ్ తెలిపారు.

# పటిష్ట బందో బస్తు మధ్య ఇవిఎంల భద్రత














# వైసిపి ఎన్ని కుట్రలు చేసినా విజయం మాదే

## రాజంపేట ఎమ్మెల్యే అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం



రాయచోటి, మేజర్‌న్యూస్: వైయస్సార్ పార్టీ అధికార దాహంతో నియోజకవర్గంలో ఉన్న ఓటర్లను ఎన్నో ప్రలోభాలకు చేసిన ఓటర్లు మహా తెలివి పరులని సిద్ధవటం మండల తెలుగుదేశం కార్యకర్తలతో రాజంపేట ఎమ్మెల్యే అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం పార్టీ ఆఫీసులో తెలియజేశారు. ఆయన సిద్ధవటంలో మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేస్తామని, జిల్లా కేంద్రంగా రాజంపేట అమలు చేస్తామని, సిద్ధవటం మండలంలో అభివృద్ధి పనులు చేస్తామన్నారు. సోమవారం జరిగిన పోలింగ్ లో సుదూర ప్రాంతాల నుండి తరలివచ్చి, ప్రజా స్వామ్యం లో ఓటు హక్కు మా భాద్యత అని భావించి అందరూ కలిసికట్టుగా పాల్గొని మీయొక్క తీర్పును వ్యక్తపరిచినందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.